తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 04
శనివారం
03 జనవరి 2026
Follow :

## మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత

### తార్నాక డివిజన్ డీలిమిటేషన్ హద్దులపై డిప్యూటీ మేయర్ పరిశీలన



**ఉప్పల్, జనవరి 02 (జనంసాక్షి) :** జీహెచ్ఎంసి డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా నూతనంగా ఏర్పాటైన తార్నాక డివిజన్ హద్దులను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసి ఏసీపీ పావని పాల్గొన్నారు. తార్నాక డివిజన్ పరిధిలోకి వచ్చిన పలు కాలనీలు, బస్తీలను ప్రత్యక్షంగా సందర్శించి, డివిజన్ సరిహద్దులు, ప్రజలకు అందనున్న పౌరసేవలు, మౌలిక వసతుల అవసరాలపై అధికారులతో చర్చించారు. నూతన డివిజన్ ఏర్పాటు వల్ల స్థానిక ప్రజలకు పాలనా సౌలభ్యం, వేగవంతమైన సమస్యల పరిష్కారం, మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతాయని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివ ృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, సంబంధిత శాఖల సమన్వయంతో తార్నాక డివిజన్ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందరరేగా హామీ ఇచ్చారు.

## శ్రీశైలం పాదయాత్ర భక్తులకు అన్నప్రసాదం

### శంకర్ యాదవ్ కుటుంబ సభ్యుల సేవాభావానికి ప్రశంసలు



**తాండూరు జనవరి 2(జనంసాక్షి) :** శ్రీశైలం మహా క్షేత్రానికి పాదయాత్రగా వెళ్లే భక్తులకు అన్నప్రసాదం మహా ప్రసాదంగా అందిస్తూ శ్రీ సాయిపుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత శంకర్ యాదవ్ కుటుంబ సభ్యులు భక్తిసేవ నిర్వహించారు.ప్రతి ఏటా తాండూర్ నుండి శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లే భక్తులను దృష్టిలో ఉంచుకుని, ఈ సంవత్సరం కూడా కొడంగల్ రోడ్డు ఉడుమేశ్వరం గ్రామ పరిధిలో శ్రీశైలానికి కాలి నడకన వెళ్లే భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.శ్రీశైలం పాదయాత్రకు వెళ్లే భక్తులు సిరిగిరిపేట్ శేఖర్, కేశవరావు, రమణారెడ్డి తదితరుల నాయకత్వంలో అన్నప్రసాదాన్ని స్వీకరించి, శంకర్ యాదవ్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఈ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్ తండ్రి హనుమయ్య, సతీమణి చంద్రకళ,కూతురు వైష?వి,అలాగే మిత్రులు బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్, జనుల వినోద్ కుమార్, మనోహర్ యాదవ్, బంటు మల్లప్ప, వేణుగోపాల్ రెడ్డి, యువకులు శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, అరుణ్ కుమార్, సురేష్, ప్రశాంత్ కుటుంబ సభ్యులు, మిత్రుల పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ సమగ్రాభివృద్ధికి పునరుత్తేజంతో పనిచేయాలి

### అధికారులు, ఉద్యోగులతో మేయర్, డిప్యూటీ మేయర్

### మేయర్, డిప్యూటీ మేయర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**హైదరాబాద్ సిటీ, జనవరి 02 (జనంసాక్షి) :** ఆంగ్ల నూతన సంవత్సరంను పురస్కరించుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలకు కార్పొరేటర్‌లు, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, విభాగాల అధిపతులు, ఉద్యోగులు, సిబ్బంది జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిగా అధికారులు,ఉద్యోగులకు మేయర్, డిప్యూటీ మేయర్ కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో జీహెచ్ఎంసీ సమగ్రాభివృద్ధికి పునరుత్తేజంతో అధికారులు, ఉద్యోగులు పనిచేయాలనీ చెప్పారు.




### ఫార్మాల్డి, రెసిన్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుపై..

## నేడు మల్గిలో ప్రజాభిప్రాయ సేకరణ

### హాజరుకానున్న అదనపు కలెక్టర్ మాధురి, కాలుష్య నియంత్రణ మండలి అధికారిణి విజయలక్ష్మి

**న్యాల్‌కల్, జనవరి 02 (జనంసాక్షి)** తెలంగాణ - కర్ణాటక సరిహద్దు, సంగారెడ్డి జిల్లా, న్యాల్‌కల్ మండలం, మల్గి గ్రామ శివారులో నేడు ఉదయం 11 గంటలకు ప్రజాభిప్రాయ సేకరణ జరగనుందని స్థానిక తహసిల్దార్ ప్రభు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం అనుమతుల మేరకు గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న.. "ఫార్మాల్డి హైడ్, రెసిన్ల" తయారీ పరిశ్రమ ఏర్పాటు కోసం పరిశ్రమ ఏర్పాటు స్థలంలోనే ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగుతూంద న్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు.. జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారిణి విజయలక్ష్మి, జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా, పంచాయతీ రాజ్, తదితర శాఖలకు చెందిన జిల్లా, మండల అధికారులు హాజరుకారున్నారు. జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్, జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక ప్రజానికంతో పాటు సమీప గ్రామాలకు చెందిన ప్రజలు నేరుగా 'ప్రజాభిప్రాయ సేకరణ' కార్యక్రమానికి హాజరై తమ తమ అభ్యంతరాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే హాజరైన ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు.



## కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంపూర్ణ మద్దతు

**నారాయణపేట జనవరి 2 (జనం సాక్షి):** కృష్ణా నది జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్‌ను చట్టపరంగా అడ్డుకొని నిలిపివేసిన వ్యక్తిగా, అలాగే తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులు, పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సామాజిక కార్యకర్తగా, గవినోల శ్రీనివాస్ నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు నా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానని అన్నారు.పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్ విషయంలో నా పోరాటం పూర్తిగా చట్టబద్ధత, అక్రమ నీటి తరలింపు, తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణ ఆధారంగా జరిగింది. అదే ఆలోచనతో, నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూడా తెలంగాణ రైతుల అవసరాల కోసం, చట్టబద్ధంగా రూపొందించిన న్యాయమైన ప్రాజెక్ట్ అని నేను స్పష్టంగా చెబుతున్నాను. నారాయణపేట-కొడంగల్ ప్రాంతం ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన ప్రాంతంగా కొనసాగుతోంది. సాగునీటి సదుపాయాలు లేక రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసి, రైతన్నలను ఆదుకోవాలంటే ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అమలు అత్యవసరం. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతంలో సాగునీరు అందాలి, రైతన్నలకు భరోసా కలగాలి, పచ్చని పంటలు పండాలి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి, వలసలు తగ్గి ఉపాధి అవకాశాలు పెరగాలి. ఈ నేపథ్యంలో, ఈ నెల 8వ తేదీన పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో దామర్‌గిద్ద, దౌల్తాబాద్ మండలాల్లో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు నా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాను. ఈ ప్రజాభిప్రాయ సేకరణ ప్రజాస్వామ్య పద్ధతిలో రైతుల, ప్రజల అభిప్రాయాలు వెల్లడించే ముఖ్యమైన వేదిక.కావున, ఈ ప్రజాభిప్రాయ సేకరణకుఅన్ని రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులుప్రజా సంఘాలు



రైతు సంఘాలురైతులు, ప్రజలుఅందరూ రాజకీయాలకు అతీతంగా, ప్రాంత అభివ ృద్ధి దృష్ట్యా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతి మంజూరు చేయడం సముచితమైన నిర్ణయం అని నేను నమ్ముతున్నాను. కృష్ణా జల హక్కుల కోసం పోరాడిన వ్యక్తిగా, రైతుల పక్షాన నిలిచే సామాజిక కార్యకర్తగా, వెనుకబడిన నారాయణపేట-కొడంగల్ ప్రాంత అభివ ృద్ధి కోసం ఈ ప్రాజెక్ట్ అమలుకు నేను పూర్తిగా అండగా ఉంటాను. కాబట్టి పర్యావరణ మంత్రిత్వ శాఖ వెంబడే ఈ ప్రాజెక్ట్‌కు అనుమతి యివ్వాలి అని కోరుకుంటున్నాను. ఈ ప్రాజెక్ట్ భూసేకరణ డబ్బులు రైతులకు యిచ్చి వెంబడే పనులు కూడా మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మల్దకల్ జనవరి 2 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండలం పరిధిలోని నౌరోజ్ క్యాంప్ చెందిన టీ రవి కుమార్ (29)అనే వ్యక్తి బైకు నుండి కింద పడి చికిత్స నిమిత్తం హైదరాబాదులో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.గత నెల 28న మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. రవికుమార్‌తో పాటు తన స్నేహితులు కలిసి పెద్దొడ్డి రోడ్డు వద్ద దావత్ చేసుకొని తన సొంత గ్రామానికి బైక్‌పై వెళుతుండగా ఫంక్షన్ హాల్ వద్ద బైక్ అదుపుతప్పి అజాగ్రత్త వల్ల కింద పడ్డాడు. చికిత్స నిమిత్తం గద్వాల్ ఆస్పత్రికి తరలించగా అక్కడ నుండి కర్నూల్ ఆర్కె ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గత నెల 29న హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రవికుమార్ ల్యాబ్ టెక్నీషియన్ పనిచేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కేశంపేట, జనవరి 2 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కుమ్మరి రాజయ్య మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజయ్య మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం సర్పంచ్ హైమావతి జగదీశ్వర్ 5 వేల, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగయ్య, పుట్నాల అనూష రాజు , కుమ్మరి శేఖర్, నాయకులు రంగు శంకర్, శేఖర్ రెడ్డి, సంతోష్, మల్లేష్, మల్లయ్య, పరమేష్ పాల్గొన్నారు.

# మండల సమావేశానికి సర్పంచులుగా

## ఎన్నికైన అక్కా తమ్ముడు

**కేశంపేట, జనవరి 2 (జనంసాక్షి ) :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన సర్పంచు ల కు అధికారులు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అక్కా తమ్ముడైన బీస కవిత కరుణాకర్ రెడ్డి, కొట్టం నరేందర్ రెడ్డి లు తొమ్మిది రేకుల, మంగలి గూడ గ్రామాల సర్పంచులుగా ఘన విజయం సాధించారు. సర్పంచులుగా గెలుపొందిన వీరిద్దరూ మండల తొలి సమావేశానికి హాజరు అయ్యారు.



# అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి భజన



**ఉప్పల్ జనవరి 02 (జనంసాక్షి):** అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి భజన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి. అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో హబ్సిగూడలోని శ్రీ మహంకాళి, శ్రీ రామ మందిరంలో శ్రీ కృష్ణుని భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అగర్వాల్ సమాజ్ పెద్దలు, ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విపిన్ కుమార్ అగర్వాల్, బాబు రావు, శ్రవణ్ రెడ్డి, విజయ్ కుమార్, జావీద్, ధర్మరాజు, సాయికుమార్, రాజన్న, వరప్రసాద్, రమాకాంత్ రెడ్డి, శివ, రవికిరణ్, పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మాలదారుల ఇరుముడి

**కేశంపేట, జనవరి 2 (జనంసాక్షి) :** మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో అయ్యప్ప మాలదారులు ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 41 రోజులు అయ్యప్ప దీక్షను తీసుకొని ఇరుముడిని ధరించిన స్వాములు పల్లెమోని శివ, కుమ్మరి రమేష్, పల్లెమోని సాయి చరణ్ లు శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు. ఇరుముడి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ ప్రవళ్లిక దంపతులు హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ రమేష్ యాదవ్ భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మనీషా రమేష్, గ్రామ యువకులు రమేష్, రాజు, నవీన్, మహేష్ , శ్రీకాంత్, నవీన్, శివ, వినోద్ పాల్గొన్నారు.



# చెంగిచెర్ల ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**బోడుప్పల్‌జనవరి 2 (జనంసాక్షి ) :** ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై ఉదయ్‌కుమార్, చెంగిచెర్ల డిపో మేనేజర్ కె.కవిత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారులు, ఆర్టీసీ డ్రైవర్ల బాధ్యత ఎంతో కీలకమని అన్నారు. వేగ నియంత్రణ, ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. డిపో మేనేజర్ కె.కవిత మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ ప్రధాన లక్ష్యమని చెప్పారు. డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రమాద రహిత డ్రైవర్లుగా పని చేసి ఆదర్శంగా నిలవాలన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఉద్యోగుల్లో బాధ్యతను మరింత పెంచుతాయని పేర్కొన్నారు.



ఈ సందర్భంగా ప్రమాద రహిత డ్రైవర్లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) ఆనంద్ రావు , ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షఫీ

**వికారాబాద్ జనవరి 2, (జనంసాక్షి):** మాజీ మంత్రివర్యులు ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు షఫీ.



# ప్రజల శ్రేయస్సు కోసం ఐమాక్స్ లైట్ల మరమ్మతులు

## దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు

**తాండూరు జనవరి 2(జనంసాక్షి):** గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ఐమాక్స్ లైట్లకు మరమ్మతులు చేయించామని దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండలం దేవనూర్ గ్రామ ంలో గత కొన్ని రోజులుగా ఐమాక్స్ లైట్లు మరమ్మతులకు గురై అంధకా రంలో గ్రామం ఉంది. దీంతో గ్రామ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు స్పందించి ఐమాక్స్ లైట్లకు మరమ్మతులు చేయించారు. గ్రామంలో సుమారు 8 ఐమాక్స్ లైట్లు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు మాట్లాడుతూ రాత్రి సమయంలో గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఐమాక్స్ లైట్ల మరమ్మతులు చేయిం చడం జరిగిందని తెలిపారు. రాత్రి సమయంలో విష పురుగులు సంచరి స్తాయని ఎవరికి ఎలాంటి హాని జరగకుండా ఉండేందుకు లైట్లకు మరమ్మ తులు చేయించి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి

## శుభాకాంక్షలు తెలిపిన వడ్ల నందు

**వికారాబాద్ జనవరి 2, (జనంసాక్షి):** నూతన సంవత్సరంలో ఎంపీ గారి సహకారంతో జిల్లా అభివృద్ధి మరింత ముందుకు సాగాలని బిజెపి పార్టీ వికారాబాద్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు, శుక్రవారం నాడు హైదరాబాద్ లో భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ నేతలు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా పార్టీ కన్వీనర్ ప్రహ్లాద్ రావు, జిల్లా మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి, యు.రమేష్ కుమార్, జిల్లా దిశా కమిటీ సభ్యులు, బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు జిల్లా సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, పాండు గౌడ్, ధారూర్ మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, భద్రేశ్వర్, రుద్రారం సర్పంచ్ ఉలెందర్, పెండ్లిమడుగు సర్పంచ్ పెద్ద సంతోష, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రుద్రారం వెంకటయ్య, పరమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మల్లారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జక్క వెంకట్ రెడ్డి



**బోడుప్పల్ జనవరి 2(జనంసాక్షి):** 2026 నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి నివాసంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, బుల్లెట్ శంకర్, పాశం నరేందర్ రెడ్డి, కిరణ్ నాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మెతుకు ఆనంద్‌కు బంట్వారం బిఆర్ఎస్ నేతల శుభాకాంక్షలు



**వికారాబాద్ జనవరి 2, (జనంసాక్షి):** శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన, బంట్వారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి ఖాజా పాషా, మండల ప్రధానకార్యదర్శి ముబ్బురాజు, మండల ఉప సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఖలీమ్ పాషా, సీనియర్ నాయకులు మౌలానా తదితరులు.

# మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**దోమ జనవరి 02 (జనంసాక్షి):** దోమ మండలం మోత్కూర్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి వెంకట్ ఆకస్మికంగా సందర్శించాడు. విద్యార్థుల రీడింగ్, రైటింగ్, నైపుణ్యాలు పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్కులు, నోట్ బుక్ లను పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మిడ్ డే మీల్ కార్యక్రమాన్ని తనిఖీ చేసి సిబ్బందితో చర్చించారు. మిడ్ డే మీల్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కె. పాండు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కారు అదుపుతప్పి ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృతి

### వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృతి మరొకరికి తీవ్ర గాయాలు





**మహేశ్వరం,జనవరి2(జనంసాక్షి):** వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకాన్ పల్లి గ్రామ సమీపంలో చేటుచేసు కుంది. మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు, స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం.. .మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామా నికి చెందిన తావుటి శ్రీకాంత్(35),సంగెం గిరీష్ (32), దయ్యాల శివ ముగ్గురు యువకులు కలిసి టావేరా కారు లో తుక్కుగూడకు వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో స్వగ్రామం పోరండ్లకు తిరిగి వస్తుండగా ఆకాన్ పల్లి గ్రామ సమీపంలోకి రాగానే అడవి పంది అడ్డు రావడంతో కారు నడిపే గిరీష్ సడన్ బ్రేక్ వేసి స్టీరింగ్ ను కుడి వైపుకు తిప్పాడు.వాహనం అదుపుతప్పి మూడు పల్టీలు కొట్టడంతో కారులో ఉన్న శ్రీకాంత్,గిరీష్ అక్కడిక్కడే మృతి చెందారు.దయ్యాల శివకు తీవ్ర గాయాలలైయ్యాయి.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేపట్టారు.మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిస్తాం

### బొంపల్లి ఉపసర్పంచ్ మోసిన్

**దోమ జనవరి 02 (జనంసాక్షి):** గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరిస్తామని బొంపల్లి గ్రామ ఉప సర్పంచ్ మోసిన్ అన్నారు. గురువారం ఆయన ఎస్ఐ వసంత్ జాదవ్ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.



## పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త గుముడాల పద్మయ్య సతీమణి శేషమ్మ ఇకలేరు



**తాండూరు జనవరి 2(జనంసాక్షి):** పట్టణ కిరాణా అసోసియేషన్ వ్యాపా రవేత్త గుముడాల పద్మయ్య సతీమణి గుముడాల శేషమ్మ శుక్రవారం స్వర్గ స్తులైయ్యారు.గత రెండు సంవత్సరాలుగా ఆనారోగ్యంతో బాదపడుతు మృతి చెందారు.దీంతో పట్టణ కిరాణ అసోసియేషన్ సభ్యులు గుముడాల శేషమ్మ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కిరాణా అసోసియేషన్ సభ్యులు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగడ సానుభూతి తెలుపుతూ మనోధైర్యం కల్పించారు. అదేవిధంగా పట్టణ ప్రము ఖులు కూడా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి మన ధైర్యం కల్పిం చారు. మృతురాలు గుముడాల శేషమ్మకు ఇద్దరు కుమారులు విశ్వనాథ్, శ్రీనివాస్ తో పాటు కూతురు కూడా ఉంది.

## ఉపాధ్యాయ ఉద్యమ గొంతుక టీయస్ యుటిఎఫ్

### టీయస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం, మండల అధ్యక్షులు వెంకటేశం



**వికారాబాద్ జనవరి 2, (జనంసాక్షి):** బంట్వారం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు టీయస్ యుటిఎఫ్ 2026 కాలమాన పత్రిక క్యాలెండర్ బంట్వారం మండల వనరుల కేంద్రం ఆవరణలో మండల తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు, మండల విద్యాధికారి వెంకటేశ్వర రావు, తొర్మామిడి సర్పంచ్ సంజీవ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూర్నంపల్లి నర్సింలు అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు టీయస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం అతిధుల సమక్షంలో, 2026 కాలమానిని డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా బంటారం మండల టీయస్ యుటిఎఫ్ అధ్యక్షులు సి.వెంకటేశం మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డీఏ లు విడుదల చేసి, పీఆర్ సి ని త్వరగా ప్రకటించాలని ప్రభుత్వంను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఎన్ ప్రకాష్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఉపాధ్యాయులు యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



**కాప్రా (జనంసాక్షి):** నూతన సంవత్సరం 2026 సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ను శుక్రవారం తెలుగుదేశం నాయకులు ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, మాజీ కౌన్సిలర్ గడ్డమిధి రాములు యాదవ్, టియన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ శివానంద్,ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్, సీనియర్ నేతలు గొట్టిపాటి వెంకటేశ్వరావు గోబేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి నూతన శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్



**మొయినాబాద్..జనవరి 2 (జనంసాక్షి):** నూతన సంవత్సరం పురస్కరించుకొని శుక్రవారం నగరంలోరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ అధికార ప్రతినిధి నక్కలపల్లి వాసి గౌరీ సతీష్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మంచి ఆలోచనతో జీవితాలను మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నక్కలపల్లి గ్రామస్తులతో పాటు నాయకులు పాల్గొన్నారు.



**జనంసాక్షి (బోడుప్పల్):** నూతన సంవత్సర సందర్భంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ ,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ లను పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వర్ రెడ్డి ,జంగారెడ్డి లతో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



**కాప్రా (జనంసాక్షి):** ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్తా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవీఎఫ్ సెంట్రల్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర మార్కెటింగ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**మల్కాజిగిరి జనవరి 2 (జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కిరణ్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాజీ ముఖ్య మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనం తరం ఇద్దరూ ప్రస్తుత రాజకీయ పరిణామాలు మరియు పలు అంశాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ





**బోడుప్పల్ (జనంసాక్షి):** 2026 నూతన సంవత్సరం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలను ఫీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటపాక కుమార్ ,సుక్క జయేందర్ ,కాటపాక కుమార్ ,బొట్టుమంచి సునిల్ లు మార్యద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కందుకూరు మండలం జీపీవోల నూతన కమిటీ



**మహేశ్వరం,జనవరి2(జనంసాక్షి):** కందుకూరు మండలం జీపీవోల నూతన కార్యవర్గంను శుక్రవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా కె.మాధవి,ఉపాధ్యక్షులుగా జి.కిరణ్ కుమార్,కోశాధికారిగా సంతోష,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మహేష్ ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు కందుకూరు తహశీల్దార్ గోపాల్ ను,డిప్యూటీ తహశీల్దార్ శేఖర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ద్విచక్ర వాహనం కారు డీ ఇద్దరికీ తీవ్ర గాయాలు




**యాచారం, జనవరి 2(జనంసాక్షి):** ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చింతపట్ల, గ్రామానికి చెందిన కాకులారం సిద్ధు, (19) గుండ్ల శ్రీకాంత్, (23) ద్విచక్ర వాహనంపై ఇబ్రహీంపట్నం వెళ్లి పనులను ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా చౌదర్ పల్లి, గేటు వద్దకు చేరుకోగానే అతివేగంగా ఎదురుగా వస్తున కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు చికిత్స కోసం నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీరశైవ లింగాయత్ గ్రామ కమిటీ అధ్యకులుగా బి. విజయ్, ఉపాధ్యకుడు యం. సంగమేశ్వర్



**మర్పల్లి జనవరి 02 (జనంసాక్షి):** శుక్రవారం మర్పల్లి మండల కేంద్రంలో శ్రీ సంగమేశ్వర దేవాలయ ఆవరణలో వీరశైవ లింగాయత్ గ్రామ కమిటీ సమావేశము ఏర్పాటు చేసుకున్నారు. 2025-26 సంవత్సరపు గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బోడోల్ల విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా మడుపతి సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా సిద్ధిరామప్ప, కోశాధికారిగా వీర్ శెట్టి, సహాయ కార్యదర్శిగా మన్నెపల్లి సంగమేశ్వర్ లకు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం నియమ నిబంధనలను కట్టుబడి సంఘం యొక్క అభివృద్ధికి పని చేస్తామన్నారు. నూతన కమిటీ సభ్యులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడోల తిరుపతి, కొప్పుల ప్రభు, సంగన్న, నాగలింగం స్వామి, సోమయ్య స్వామి, జిలకర నర్సింలు, లడ్డు, కార్తీక్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించిన ప్రజలకు అండగా ఉంటా అమ్దాపూర్ 4వ వార్డు సభ్యుడు సామ రామ్ మోహన్ రెడ్డి



**మొయినాబాద్, డిసెంబర్ 22, (జనంసాక్షి):** ఆదరించిన ప్రజలకు అండగా ఉంటానని శబరి యాత్రలో ఉన్న కారణం చేత అందరితో పాటు ప్రమాణస్వీకారం చేయలేనందు వల్ల శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ మద్యపాగ కృష్ణ మరియు పంచాయితీ సెక్రటరీ కవిత అద్వర్యంలో ప్రమాణస్వీకారం చేసారు. నాపై నమ్మకంతో 4వ వార్డు సభ్యునిగా గెలిపించిన గ్రామ ప్రజలకు అండగా ఉంటానని సామ రామ్ మోహన్ రెడ్డి అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని అమ్దాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 4వ వార్డు సభ్యునిగా సామ రామ్ మోహన్ రెడ్డి గెలిచిన శుక్రవారం ప్రమాణస్వీకారం చేసి తన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాలు అర్థం చేసుకొని వారికి అన్ని పరిస్థితుల్లో అండగా నిలుస్తానని అన్నారు. నన్ను గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ.. ప్రజల కష్టాలు తీర్చడం వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ.. వారికి ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.

## రక్తదానం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు మాధవరెడ్డి

**వికారాబాద్ జనవరి 2, (జనంసాక్షి):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు సతీమణి కీర్తిశేషులు ఎన్ సావిత్రి జన్మదినం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు సమక్షంలో నరపరాజు సావిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు, అడ్వకెట్ కోకట్ మాధవరెడ్డి రక్తదానం చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వికారాబాద్ జిల్లా బిజెపి కన్వీనర్ ప్రహల్లాద్ రావు, యు రమేష్ కుమార్, విజయ భాస్కర్ రెడ్డి, పాండు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, కృష్ణముదిరాజ్, లలిత, భద్రేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గెజిటెడ్

## అధికారుల సంఘం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధిజనవరి 02 (జనంసాక్షి):** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (ఒఊాబ) మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా నాయకులు గురువారం గౌరవనీయ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన 2026 గోడ క్యాలెండర్తో పాటు టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ. జి. వినోద్ కుమార్, కార్యదర్శి శ్రీ. ఎ. కురుమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ. డి. రవీందర్, సభ్యులు శ్రీమతి విజయ కుమారి, శ్రీమతి సాంబశివరావు, శ్రీ. కిషన్, శ్రీమతి ఝాన్సీ, రఘునందన్ గౌడ్, జాయింట్ సెక్రటరీ శ్రీ. ఆర్.ఎం.వి. ఆనంద్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ. చె. రమేష్, ప్రచార కార్యదర్శి శ్రీ. ఇ. సత్యనారాయణ, శ్రీ. శంకరయ్య, శ్రీమతి డాలీతో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ



గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడంలో అధికారుల కృషి మరింత పెరగాలని ఆకాంక్షించారు.

## మృతురాలి కుటుంబానికి నాయకుల పరామర్శ

### రూ,7500 ఆర్థిక సాయం అందించిన నేతలు



**తలకొండపల్లి జనవరి 02(జనంసాక్షి):** తలకొండపల్లి మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన దుడ్డు కృష్ణమ్మ (80)అనారోగ్య కారణాలవల్ల శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,మాజీ సర్పంచ్ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఏమిరెడ్డి రవి కిరణ్ రెడ్డి మృతురాలి ఇంటికి చేరుకొని ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.వారి దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయంగా రంగారెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,రూ,2500,లు, గ్రామ సర్పంచ్ భారతమ్మ గోపాల్ రూ,2 వేలు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మాజీ సర్పంచ్ చంద్రయ్య రూ,3 వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాలే బాల మైసయ్య,నాయకులు భద్రాచలం,భాస్కర్ రెడ్డి,వార్డు సభ్యులు దుడ్డు మల్లమ్మ రమేష్,తిర్మణి శేఖర్ గౌడ్,బోదాస్ జంగయ్య,దుడ్డు స్వామి,సొంటె రమేష్,తడిసిన శ్రీరామ్ రెడ్డి,ఆంజనేయులు,కాలే యాదయ్య, రామచంద్రయ్య, దుడ్డు నరసింహ్మ,దుడ్డు యాదయ్య,దుడ్డు బీరయ్య,తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలు



**నవాబుపేట్ జనవరి 2 (జనంసాక్షి):** నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి 54వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన అభిమానులు. నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అభిమానులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్, మాజీ జిల్లా కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రెటరీ ప్రసాద్ కుమార్, తిమ్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచి అంతగిరి పల్లి ప్రభాకర్, ఉప సర్పంచ్ మల్లేష్, మండల సీనియర్ నాయకులు యావపూర్ లక్ష్మణ్, మాదిరెడ్డిపల్లి శ్యామ్ రావు, తలారి రాజు, మహేందర్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీమాజీ వైస్ చైర్మన్ కర్ణం రఘు, జనార్ధన్ రెడ్డి, జి వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కార్యకర్తలకు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాలను ప్రారంభించిన

### కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు




**హయత్ నగర్, జనవరి 02 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశా ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో పసుమాముల కళానగర్ గ్రామాలలో శీతాకాల ప్రత్యేక శిబిరాలను కళాశాల ప్రిన్సిపల్ డా.పి.సురేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.పి.సురేష్ బాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 వాలంటీర్లు కళానగర్ లో యూనిట్ 2 వాలంటీర్లు పసుమాముల గ్రామంలో జనవరి 8 వరకు, ఏడు రోజులపాటు గ్రామంలో ఉంటూ గ్రామస్తుల సహకారంతో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధి కొత్త జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ వాలంటీర్లు మా గ్రామానికి సేవ భావంతో రావడం సంతోషమని మా గ్రామం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు, కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ బి. నరసింహ, అధ్యాపకులు రమాదేవి, సుబ్రహ్మణ్యం, శ్రీపతి నాయుడు, నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరి రెడ్డి, శారదా దేవి, స్థానికులు బిక్షపతి, బాలరాజు, వాలంటీర్లు, తదితరు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మూలింటి చాకలి శ్రీనివాస్

### సమాజ సేవకులు శ్రీనివాస్



**దోమ జనవరి 02 (జనంసాక్షి):** మోత్కూర్ గ్రామానికి చెందిన తిరు మలి చంద్రమ్మ అనారోగ్యం కారణంగా ఈరోజు తెల్లవారు జామున స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలిసిన వెంబడే గత కొన్ని సంవత్స రాలుగా మన గ్రామంలో ఇలాంటి నిరుపేదలకు తన యొక్క సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి చాకలి మూలింటి వారి కుటుంబం ఆ యొక్క కుటుంబం తరపున శ్రీనివాస్ తిరుమల చంద్రమ్మ కుమా రుడు అయినటువంటి చెన్నయ్య కు రూ. 5,000/-వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొత్తపేట రాఘవేందర్ , 3వ వార్డు సభ్యులు జీడి లింగయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల చెన్నయ్య మరియు సైదుగారి శివకుమార్, రాఘవేందర్ బుధారపు హనుమంతు, తిరుమలి చెన్నయ్య , వారి యొక్క కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.